




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

ఆదివారం 11 మే 2025 - పేజీలు 8




## కేరళ తీరాన్ని జూన్ 1న తాకనున్న

# రుతుపవనాలు..!!

**జూన్ 1 లోగా ఈసారి ఎండల తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఋతుపవనాలు కేరళ తీరాన్ని మే 27 నాటికి.తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ శనివారం తెలిపింది. దీంతో ఏటా మాదిరి కాకుండా ఈ ఏడాది మరో వారం ముందు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో 10 రోజుల తర్వాత రైతులు పొలాలను దున్ని వ్యవసాయానికి పదులు చేసే అవకాశం ఉంది.. ఇప్పటివరకు ఎండల ధాటికి మగ్గేసిన మామిడిపండులా మగ్గిపోతున్న ప్రజలకు త్వరలో ఉపశమనం కలుగుతుందని ఆశిద్దాం..**

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- **జూన్ ప్రారంభంలోనే వర్షాలు కురిసే అవకాశం**
- **తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం**

తెలుగు రాష్ట్రాలకు ఎప్పుడంటే..? ఈ ఎండల వల్ల , తీవ్ర ఉక్క పోతకు కూడా ఎక్కువగా ఉండటంతో ప్రజలు మగ్గేసిన మామిడిపండులా ముగ్గిపోతున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల లోపు బయటకు వెళ్లాలంటే ఎన్నో సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తూ వెళ్లాల్సిన పరిస్థితి. ఈ సమయంలో ఐఎండీ శనివారం గుడ్ న్యూస్ తెలిపింది.అవును... ఎండలు మందిపోతున్న వేళ చల్లని కబురు చెప్పింది ఐఎండీ. ఇందులో భాగంగా ఈసారి మే 27 నాటికి రుతుపవనాలు వచ్చి జూన్ 1 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయి చెబుతున్నారు. ఇదే జరిగితే గత ఏడాదితో పోల్చుకుంటే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని వారం ముందు తాకే అవకాశం ఉందని భావించాలి. ఈ క్రమంలో... మే 27 న రుతుపవనాలు కేరళను తాకనున్నాయని ఐఎండీ సీనియర్ సైంటిస్ట్ . అనంతరం నెమ్మదిగా నెమ్మదిగా ఉత్తరాది రాష్ట్రాలకి విస్తరిస్తాయన్నారు. ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... దేశంలో ప్రస్తుతం ఎండలు మండిపోవడానికి గల కారణాలను వివరించారు. ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 48.డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైందని తెలిపిన ఆయన... ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు. పాకిస్తాన్‌లోనూ

మిగతా 3వ పేజీలో

## సచివాలయం మహిళా పోలీస్‌లకు కీలక అవకాశం

### మహిళా శిశు సంక్షేమ శాఖ వైపా లేక సొంత శాఖ వైపా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ వార్డు సచివాలయం మహిళా పోలీస్‌లకు కీలక అవకాశం కల్పించనుంది. వారి మాతృశాఖను ఎంచుకొనే ఛాన్స్ ఇవ్వనుంది. మహిళ శిశు సంక్షేమ శాఖ లేదా హెూం శాఖను ఎంచుకునే ఆప్షన్ ఇచ్చింది. మొదటి శాఖను ఎంచుకుంటే ఐసిపిఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతలు ఉండనున్నాయి. హెూం శాఖను ఎంచుకుంటే మాత్రం ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే వీలుంటుంది. ఈ మేరకు సచివాలయాల శాఖ కసరత్తు చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన విధి విధానాలు ఖరారు కానున్నాయి. ఐదేళ్ల కిందట సచివాలయ ఉద్యోగులు నియమితుల య్యారు. అందులో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మహిళా పోలీసులను నియమించారు. అయితే వీరు ఏ శాఖ పరిధిలోకి వస్తారో మాత్రం స్పష్టత లేదు. ఎట్టకేలకు దీనిపై క్లారిటీ ఇస్తూ కూటమి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**కూటమి ప్రభుత్వం ఫోకస్**

ప్రస్తుతం సచివాలయ మహిళా పోలీసులు ఏ శాఖ పరిధిలో పని చేస్తున్నారో తెలియడం లేదు. అందుకే దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ లేదా హెూం శాఖలో ఏదో ఒక దాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది. ఒకవేళ మహిళ శిశు సంక్షేమ శాఖను ఎంచుకుంటే ఐసిపిఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతలు వారికి అప్పగిస్తారు. హెూం శాఖను ఎంచుకుంటే మాత్రం వీరిని పోలీస్ సిబ్బంది గా పరిగణిస్తారు. ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే అవకాశం కల్పిస్తారు. దీనిపై గ్రామ/ వార్డు సచివాలయాల శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 13912 మంది మహిళా పోలీసులు పనిచేస్తున్నారు. వీరికి మాతృ శాఖ

మిగతా 3వ పేజీలో



# తెనాలిలో మంత్రి నాదెండ్లకు సెగ..!



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **ఆ నిధులు ఏమయ్యాయి ..!**
- **ఉచిత గ్యాస్ పథకం డబ్బులేవి? నిలదీసిన మహిళలు**
- **తెనాలిలో 20 వేల.మందికి గ్యాస్ డబ్బులు తొలి విడత లోనే పడలేదు**
- **ఉక్కిరి బిక్కిరి అయిన మంత్రి**

అయితే.. అందరికీ తొలి విడతలో నిధులు ఇచ్చేశామని మంత్రి ప్రకటించారు. ఇలా ప్రకటించిన రెండో రోజే ఆయన తెనాలిలో పర్యటించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్‌కు సెగ పెరుగుతోంది. గురువారం ఆయన తెనాలిలో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళల నుంచి నిలదీతలు ఎదురయ్యాయి. అదే సమయంలో రైతుల నుంచి కూడా ఎదురు ప్రశ్నలు వచ్చాయి. వీటికి సమాధానం చెప్పలేక ఉక్కిరి బిక్కిరికి గురైన నాదెండ్ల.. అక్కడనుంచి వెళ్లిపోయారు. గత ఏడాది అక్టోబరులో ఉచిత సిలెండర్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీపం-2 పథకంగా పేర్కొంటున్న ఉచిత సిలెండర్ల పథకంలో మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న తెనాలిలోనే .. 20 వేల మంది లబ్ధిదారులకు తొలి విడత సిలెండర్లకు (మార్చితోనే ముగిసింది) ఇప్పటికీ సొమ్ములు పడలేదు. అయితే.. అందరికీ తొలి విడతలో నిధులు ఇచ్చేశామని మంత్రి ప్రకటించారు. ఇలా ప్రకటించిన రెండో రోజే ఆయన తెనాలిలో పర్యటించారు. అక్కడే ఆయనకు సెగ తగిలింది. ఇక, రైతుల నుంచి ప్రతి గింజా కొన్నామని ఆయన చెప్పగా.. దుగ్గిరాలకు చెందిన రైతులు.. ఆయన ముందు పెరేడ్ పెట్టారు. ఇదిలా వుంటే.. దీపం-2 పథకంలో రెండో విడత ఉచిత సిలిండర్ల పంపిణీని ఏప్రిల్ 1న ప్రారంభించారు. అప్పటి నుంచి నాలుగు మాసాల్లో ఎప్పుడు బుక్ చేసుకున్నా.. సదరు సిలిండెర్ సొమ్మును బ్యాంకు ఖాతా ల్లో వేస్తామని స్వయంగా మనోహరే చెప్పారు. అయితే.. ఏం జరిగిందో ఏమో.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండో విడత సిలిండర్ సొమ్ములు ఇప్పటికీ జమ కాలేదు. దీంతో గ్యాస్ ఏజెన్సీల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు. దీంతో వారు తమ తప్పులేదని.. ప్రభుత్వం ఇవ్వలేదని చెబుతున్నారు. కానీ, ఇప్పటికే రెండో విడత సిలిండర్ల పంపిణీ ప్రారంభమై 40 రోజులు అవుతోంది. అయినా.. నిధులు ఇవ్వకపోవడంపై మనోహర్‌ను తెనాలిలో మహిళలు నిలదీశారు. గత తొలి విడతతోపాటు.. రెండో విడత నిధులు కూడా విడుదల చేశామని.. మంత్రిచెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఏ ఒక్క జిల్లాలోనూ.. నిధులు ఎవరికీ రాలేదు. దీంతో దీపం-2పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మరి మంత్రి తప్పా.. నిజంగానే నిధులు రాలేదా? అనేదానిపై క్లారిటీ ఇస్తే.. ఈ విషయంలో విమర్శలు తగ్గుతాయని అంటున్నారు.

## అమరుడైన మురళీ నాయక్‌కు కన్నీటి నివాళులు

**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ లో జరుగుతున్న యుద్ధంలో నేలకొరిగిన తెలుగుతల్లి ముద్దుబిడ్డ వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. 140 కోట్ల మంది ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు ప్రతీ భారతీయుడు ఋణపడి ఉంటారని ఆయన అన్నారు. శనివారం శ్రీనివాసరావుతోటలోని రామనామక్షేత్రం వద్ద నున్న భారతమాత విగ్రహం వద్ద జవాన్ మురళీ నాయక్ కు కూటమి నేతలు కన్నీటి నివాళులర్పించ్చారు. మురళీ నాయక్ లాంటి దేశభక్తుడికి జన్మనిచ్చిన శ్రీరామ్ నాయక్ , జ్యోతి భాయ్ లకు యావత్ భారతదేశం అండగా నిలుస్తుందన్నారు. ఆపరేషన్ సింధూర్ కి దేశ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. పహల్గాంలో చిందిన ప్రతీ రక్తపు బొట్టుకి ప్రజలు ప్రతీకారాన్ని కోరుకుంటున్నారన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ నిలయమైందని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించాల్సిన సరైన సమయం ఇదేనన్నారు. భారత్ చేస్తున్న యుద్ధం ఉగ్రవాదం మీదేనన్నారు. ఈ క్రమంలో భారత్ చేస్తున్న దాడులతో పాకిస్తాన్ కకావికాలం అయిందన్నారు. ఈ యుద్ధంతో అన్నివిధాలా పాకిస్తాన్ కుప్పకూలిపోయిందని అయినా దానికి సిగ్గురావటం లేదన్నారు. మరోవైపు పాకిస్తాన్ దాడుల్ని భారత్ సైనికులు సమర్ధవంతగంగా తిప్పికొట్టిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతికి పెనుసవాలుగా మారిన పాకిస్తాన్ ఉగ్రవాదంపై ప్రపంచ అగ్ర దేశాలు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవాని , విమలాదేవి , వడ్డే సుబ్బారావు , నండూరి స్వామి , స్టూడియో బాలాజీ , చింతకాయల సాయి , బద్రి , బాలు , రమేష్ , ఆలా గోవింద్ , శివన్నారాయణ , బద్రి నారాయణ, ఇల్లా చిరంజీవి, షంషేర్, తదితరులు పాల్గొన్నారు.

## మురళీ నాయక్ పోరాటం స్ఫూర్తిదాయకం

**వీర మరణం పొందిన జవాన్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జవాన్ మురళీ నాయక్ పోరాటాన్ని యావత్ భారతావని మరిచిపోదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతావని కోసం గొప్ప ధైర్య సాహసాలు ప్రదర్శించిన జవాన్ మురళీ నాయక్ పోరాటం స్ఫూర్తిదాయకమని చెప్పారు. నీ వీరమరణంతో ధరిత్రి కన్నీటిలో తడుస్తోందని, నీ సాహసం, నీలాంటి వీరుడి త్యాగం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఉగ్రవాద పెనుభూతాన్ని పెంచి పోషిస్తోన్న దాయాది పాకిస్తాన్ చర్యలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ దుయ్యబట్టారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు భారత్ ఎప్పటికీ తలవంచబోదని హెచ్చరించారు.

## జాతీయ రక్షణ నిధికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ నెల వేతనం విరాళం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాల ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధి(నేషనల్ డిఫెన్స్ ఫండ్)కు విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. దేశభక్తి గల పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డిఫెన్స్ ఫండ్‌కు తన ఒక నెల వేతనాన్ని ఆన్‌లైన్ ద్వారా అందించారు.

# సమగ్ర ప్రాంతీయ అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం : వడ్డే శోభనాద్రీశ్వరరావు




**గుంటూరు మేజర్ న్యూస్ :** 26 జిల్లాల సమగ్రాభివృద్ధి తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమౌతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత మూడు దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తిచేయాలని ప్రముఖ రాజ నీతిజ్ఞులు, మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ శనివారం గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి పై జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జన చైతన్య వేదిక హాలులో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయడానికి అధికార పార్టీలు, ప్రధాన ప్రతిపక్షం కేంద్రంపై ఒత్తిడి తెచ్చే స్థితిలో లేవన్నారు. నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా 80 వేల కోట్లతో పోలవరం – బనకచర్ల భారీ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెరపైకి తీసుకొని వస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్ కు గుదిబండగా మారనుందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారానికి అవసరమైన బొగ్గు గనులను కేటాయించక పోవడం వలన నష్టాలకు గురి అవుతుంటే, మరోవైపు ప్రైవేటు రంగంలో ఆర్సేలర్ మిట్టల్ కు ఎర్ర తివాచి పరచి స్టీల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చి, బొగ్గు గనులు కేటాయించడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని పేరుతో 58వేల ఎకరాలు సేకరించి, నేడు మరో 44 వేల ఎకరాల సాగు భూములను రైతుల నుండి తీసుకొని ప్రపంచంలోనే 5వ అతిపెద్ద రాజధానిగా నిర్మించాలని పగటి కలలు కంటుందని, దీనికోసం కనీసం లక్ష కోట్లు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. సాక్షాత్తు దేశ రాజధాని ఢిల్లీకి 83కి.మీ చెన్నై, బెంగళూరు లకు 62 కి.మీ మేర ఓటర్ రింగ్ రోడ్ లు ఉండగా, కేవలం లక్ష జనాభా మాత్రమే ఉన్న అమరావతికి 197 కి. మీ అవుటర్ రింగ్ రోడ్ నిర్మించ తలపెట్టడం ప్రజాధనాన్ని వృధా చేయడమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన నిర్ణయాలు సంబంధిత మేధావులు, నిపుణులతో సంప్రదించకుండానే ఏక పక్షంగా చేస్తుందని, మూగ ప్రజలు, చెవిటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయలేవన్నారు. చైతన్య, నారాయణ, భాష్యం లాంటి కార్పొరేట్ విద్యా సంస్థల్లో 10శాతం మేర ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని కోరారు. మహారాష్ట్రల్లో 167, ఉత్తర ప్రదేశ్ లో 116, కర్ణాటకలో 75 షుగర్ ఫ్యాక్టరీలు ఉండగా మన రాష్ట్రంలో కేవలం 5 మాత్రమే ఉండడం చేదు వాస్తవమన్నారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ గత ప్రభుత్వంలో వేలాది కోట్ల రూపాయలు అవినీతి చేసిందని బహిరంగంగా మాట్లాడి, హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన నేటి పాలకులు మరలా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ చేతిలో విద్యుత్ రంగాన్ని పెట్టడం దారుణమన్నారు. గతంలో 8 వేలు విలువచేసే స్మార్ట్ మీటర్లను 36 వేలకు కేటాయించడం, ట్రాన్స్ఫార్మర్లను కూడా రెట్టింపు ధరలకు ఇచ్చి జగన్ ప్రభుత్వం దోపిడీ చేస్తే నేడు కూటమి ప్రభుత్వం అదే త్రోవలో పయనిస్తుందని అవహేళన చేశారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ దక్షిణ భారతదేశంలో అతి తక్కువ తలసరి ఆదాయం కలిగి,అక్షరాస్యతలో 32వ స్థానంలో ఉండి, ప్రతి నెలా 6వేల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లిస్తూ ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి ప్రభుత్వం వాస్తవాలకు దూరంగా గత 11 నెలల్లో మరో లక్ష 50 వేల కోట్లు అప్పులు చేసి అనుత్పాదక రంగాలకు ఖర్చు చేయడం అవివేకమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి వ్యవసాయరంగ ప్రాధాన్యతే ముఖ్యమని, జల వనరులను సద్వినియోగం చేసుకొని, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగి, సంపద, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. పాలకులు నీటిపారుదల ప్రాజెక్టులను అవినీతి పారుదల ప్రాజెక్టులుగా మార్చినారన్నారు. ఫీజు రీయబర్స్మెంట్ అమలు చేయలేకపోవడం వలన వేలాది పేద విద్యార్థులు నష్టపోతున్నారని, ఆరోగ్య శ్రీ నిధులు సంబంధిత ఆసుపత్రులకు సకాలంలో చెల్లించకపోవడం వలన పేద రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వందలాది కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి వేడుకలను, బహిరంగ సభలను నిర్వహించడం బాధ్యతా రాహిత్య మన్నారు. అమరావతిలో రాజధాని పేరుతో కి.మీ. రోడ్డుకు 64 కోట్ల రూపాయలు, ఒక చదరపు అడుగుకు పదివేల రూపాయలకు పైగా వెచ్చిస్తూ అనుయాయులకు లబ్ధి చేకూరుస్తున్నారని విమర్శించారు. ప్రముఖ విద్యావేత్త ప్రొ.డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన నియోజక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోగలమని, నియోజక వర్గ, జిల్లాస్థాయిల్లో ప్రణాళిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొ. ఎన్. వేణుగోపాలరావు ప్రసంగిస్తూ ప్రజలను జాగృతలను చేస్తేనే ప్రభుత్వాలు సక్రమంగా నడుస్తాయని, నది పరీవాహక ప్రాంతాలలో వ్యవసాయేతర కార్యక్రమాలు ఉండరాదని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం. ఎస్. స్వామినాథన్ సూచనను రాష్ట్ర ప్రభుత్వాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# 13న ఛలో మంగళగిరి ఆర్టీఐ కమిషన్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ లో హిరింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలనీ, కమిషన్ సక్రమంగా నడిపించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆద్వర్యంలో ఈ నెల 13వ తేదీ మంగళ వారం ఉదయం 10 గంటలకు మంగళగిరి లోని రాష్ట్ర సమాచార కార్యాలయం వద్ద చలో ఆర్టీఐ కమిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ తెలిపారు. గత ఏడాది నుంచి సిఐ సి.భాష నిరంకుశంగా వ్యవహరిస్తూ కేసులు పరిష్కారం చేయకుండా, ఎవరిని కలవకుండా, వెయిటింగ్ రూమ్ ఇవ్వకుండా, కనీసం బాత్ రూమ్ కూడా ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలను వేధిస్తున్నారని వివరించారు. భాష వేధింపులు ప్రభుత్వానికి ఫోరమ్ ఫర్ ఆర్టీఐ తెలియ జేసిందని, మరోసారి ప్రభుత్వానికి తెలియ జేయ నున్నట్లు చంద్రమోహన్ తెలిపారు. రాష్ట్రంలో కమిషన్ నిర్వీర్యం అయ్యేలా చేస్తున్న చర్యలను ప్రభుత్వం దృష్టికి ఫోరమ్ ఫర్ ఆర్టీఐ శాంతియుత పద్ధతుల ద్వారా తెలియ జేస్తున్నదని. వేలాది కేసులు పెండింగ్లో ఉన్నా ,వాటి గురించిపట్టించు కోకుండా కమిషనర్ లకు సిబ్బందిని కేటాయించకుండా , రాష్ట్ర,జిల్లా స్థాయిలో ఆర్టీఐ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయకుండా నిరుపయోగం లేని సంస్థ గా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భాష ను తొలగించి జీతభత్యాలు రికవరీ చేయాలని, టెండర్లు , నియామకాలు రద్దు చేయాలని కోరుతూ ఎఫ్ ఆర్టీఐ ఆద్వర్యంలో శాంతియుత కార్యక్రమ. నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా జడ్జి, కలెక్టర్







**గుంటూరు, మేజర్ న్యూస్ :** డిస్ట్రిక్ట్ జుడీషియల్ ఆఫీసర్స్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు శనివారం జిల్లా కోర్టుకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నినాల జయసూర్యకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

# డిజిటల్ జనసేవా కేంద్రంగా ఇండియా పోస్ట్






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **కేరళ పర్యటనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**
- **వరకలలో నూతన తపాలా కార్యాలయం ప్రారంభం**
- **అనంత పద్మనాభ స్వామి దేవాలయం, శివగిరి మఠం దర్శనం**

ఇండియా పోస్ట్ ను డిజిటల్ జన సేవా కేంద్రంగా మారుస్తున్నాం. ఇండియా పోస్ట్ జాతీయ లాజిస్టిక్ భాగస్వామిగా మారుతుంది. 100% అక్షరాస్యత కలిగిన కేరళ రాష్ట్రానికి రావడం గౌరవంగా ఉంది. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేసిన వినూత్న ఆవిష్కరణలో కేరళ ముందుంది." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.. కేరళలోని తిరువనంతపురం జిల్లాలో పెమ్మసాని శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రముఖ వైష్ణవ ప్రాచీన, పుణ్యక్షేత్రమైన తిరువనంతపురంలోని అనంత పద్మనాభ స్వామిని అలాగే శివగిరి మఠాన్ని కూడా పెమ్మసాని దర్శించారు. అనంతరం జిల్లాలోని వరకలలో తపాలా కార్యాలయాన్ని అటింగల్ పార్లమెంట్ సభ్యులు అడోర్ ప్రకాష్ , స్థానిక ఎమ్మెల్యే వి. జాయ్ , కేంద్ర మాజీ సహాయ మంత్రి వి మురళీధరన్ తో కలిసి పెమ్మసాని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖను సమగ్ర అభివృద్ధికి వేదికగా, ముఖ్య పౌర సేవల, డిజిటల్, ఆర్థిక సాధికారికతకు కేంద్రంగా సిద్ధం చేస్తున్నామన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా తపాలా వ్యవస్థ తగ్గుముఖం పడుతున్న ఈ డిజిటల్ యుగంలో భారత్ పోస్టు ఒక కొత్త మార్గాన్ని ఎంచుకుంది. ప్రపంచంలోనే అతి పెద్ద నెట్వర్క్ ఉన్న తపాలా శాఖ ఇప్పటిదాకా 1.6 లక్షలకు పైగా పోస్ట్ ఆఫీస్ లను కలిగి ఉంది.' అని ఆయన అన్నారు. ఈ మార్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 70 శాతం ఖాతాలు ఉన్న ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ను నడుపుతుందని, 1000కి పైగా డాక్ ఘర్ నిక్యాత్ కేంద్రాల ద్వారా చిన్న వ్యాపారాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. 420 కి పైగా పోస్ట్ ఆఫీస్లు పాస్పోర్ట్ సేవలను కూడా అందిస్తున్నాయని, ఆధార్, మొబైల్ బ్యాంకింగ్, QR కోడ్ లావాదేవీలతో ప్రతి పౌరుడిని డిజిటల్ ఇండియాలో భాగస్వామ్యులని చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇతర కేంద్ర, రాష్ట్ర శాఖలతో కలిపి ఇంటి వద్ద సేవలను అందించేందుకు గట్టి నెట్వర్క్ ఉపయోగించు కుంటున్నామని వివరించారు. ఇండియా పోస్ట్ రోజూ ఉత్తరాలే కాదు సామాజిక సమావేశం, గౌరవం మెరుగైన భవిష్యత్తును అందిస్తోందని పెమ్మసాని తెలిపారు.

**కేరళ పర్యటనలో...**

ప్రముఖ సామాజికవేత్త, ఆధ్యాత్మికవేత్త అయిన నారాయణ గురువుకు చెందిన శివగిరి మఠాన్ని సందర్శించిన సందర్భాన పెమ్మసాని నారాయణ గురు నిర్మాణమైన ప్రాంతాన్ని కూడా సందర్శించారు. సుమారు 100 ఏళ్ల క్రితం 1925, మార్చి 12న మహాత్మా గాంధీ గారు నారాయణ ని కలుసుకొని అస్పృశ్యత నివారణ, కుల-మత బేషజాలు విడనాడటం, మానవతా దృక్పథాన్ని నెలకొల్పడం వంటి అనేక అంశాలపై ఆ ఇరువురు చర్చించిన పెదప గాంధీ సంకల్పం చేసుకోవడం జరిగింది. అప్పటినుంచి స్వాతంత్రం సాధించేవరకు దేశమంతా పర్యటించిన గాంధీ మానవతా దృక్పథాన్ని ప్రచారం చేస్తూ ప్రాముఖ్యత కల్పించారు. ఆ సంకల్పానికి వందేళ్లు గడిచిన సందర్భంగా మురళీధరన్ కి ఆహ్వానం నారాయణ గురు ధర్మ పరిపాలన ట్రస్ట్ అభ్యర్థన మేరకు పెమసాని ఈ పర్యటన చేపట్టారు. అందులో భాగంగా పోస్టల్ శాఖ తరపున ఈ శతాబ్దిని పురస్కరించుకొని స్మారక పోస్టల్ స్టాంప్ ను భారత ప్రభుత్వం విడుదల చేస్తుందని పెమ్మసాని ప్రకటించారు. కేరళ యూత్ తో మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ కు చెందిన నెహ్రూ యువ కేంద్ర సంఘట్(ఎన్ వై కే ఎస్) ద్వారా ఏర్పడ్డ విద్యార్థి సమ్మేళనంలో కూడా పెమ్మసాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంకీ బాత్ క్విజ్ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులతో ఆయన అనేకమయ్యారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి యువత దేశానికి ఎలా దోహదపడాలి అని కొన్ని అంశాలపై ప్రస్తావించారు అలాగే ఆయన తన జీవిత ప్రయాణాన్ని గురించి విద్యార్థులతో పంచుకున్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధీర్ సన్నికంటికు తమ యూనివర్సటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "అస్సెసింగ్ ద ఇంపాక్ట్ ఆఫ్ సెలిబ్రిటీ ఎండార్స్‌మెంట్ ఇన్ డిటర్మైనింగ్ ద కస్టమర్ బయ్యింగ్ ఇంటెన్షన్స్. ఏ స్టడీ అమాంగ్ ద సౌత్ ఇండియన్ బ్రాండెడ్ గోల్డ్ జువెల్లరీ కస్టమర్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శివకోటిరెడ్డి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 స్కూపస్ జర్నల్ పబ్లికేషన్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధీర్ సన్నికంటిను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## కేరళ తీరాన్ని జూన్ 1న తాకనున్న రుతుపవనాలు..!!

(మొదటి పేజీ తరువాయి)



50 డిగ్రీల టెంపరేచ ర్ ఉండటంతో.. అటు నుంచి వీచే వేడిగాలుల ప్రభావంతో ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వివరించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలు, ప్రధానంగా తెలుగు రాష్ట్రాను ఈ రుతుపవనాలు ఎప్పుడు తాకనున్నాయనే విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... కేరళను తాకిన ఐదు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకూ అవి విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

# డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావుకు డిమోషన్..

- **తహసీల్దార్ స్థాయికి పంపిన సుప్రీంకోర్టు**
- **అడవి తక్కెళ్ళపాడులో గుడిసెలు తొలగించిన వ్యవహారంలో తీర్పు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్ స్థాయిలో పనిచేస్తున్న తాతా మోహన్‌రావును తహసీల్దార్ స్థాయికి డిమోట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2013లో తహసీల్దార్‌గా పనిచేస్తున్నప్పుడు ఆయన హైకోర్టు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ గుంటూరు జిల్లా అడవితక్కెళ్లపాడులో గుడిసెలను తొలగించడాన్ని కోర్టు ధిక్కరణ కింద పరిగణనలోకి తీసుకొని ఈ శిక్ష విధించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశించింది. హైకోర్టు ఆయనకు 2 నెలల జైలు శిక్ష విధించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు మించి జైల్లో ఉంటే ఉద్యోగం పోయే అవకాశం ఉందని.. కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీరు విధించే ఏ శిక్షకైనా అంగీకరిస్తారని ఆయన తరఫు న్యాయవాదులు చెప్పడంతో న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆయన్ను డిప్యూటీ కలెక్టర్ నుంచి తహసీల్దార్ స్థాయికి డిమోట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు హైకోర్టు పిటిషనర్‌కు 2 నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ 2015 మార్చి 27న తీర్పిచ్చింది. దీంతో మోహనరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ భూమిని రక్షించడానికే తాను చట్టబద్ధంగా చర్యలు తీసుకున్నట్లు విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ విభజన ఉద్యమం జరుగుతున్న ఆ రోజుల్లో సరిహద్దు ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు ఉండేవని, అందువల్ల కొందరు రాత్రికి రాత్రి వేసుకున్న గుడిసెలను మాత్రమే తొలగించామని చెప్పారు. 48 గంటలకు మించి జైల్లో ఉంటే ఉద్యోగం పోతుందని, దానివల్ల పిటిషనర్ కుటుంబం రోడ్డున పడుతుందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. 'గుడిసెలను తొలగించి.. అందులో నివాసం ఉంటున్నవారిని రోడ్డు మీదికి తోసేసినప్పుడు ఇవన్నీ ఆలోచించి ఉండాల్సింది. పిటిషనర్‌ను జైలుకు పంపితే ఆయన ఉద్యోగం పోతుంది. ఆయన మొండితనం, నిర్లక్ష్య వైఖరి వల్ల కుటుంబసభ్యులు జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంది. అందువల్ల జైలుశిక్షపై ఉదార వైఖరి తీసుకున్నాం. అయితే ఎంతటివారైనా చట్టానికి అతీతులు కాదన్న సందేశం ఇవ్వాలనుకుంటున్నాం. అందుకే హైకోర్టు మోహన్‌రావుకు విధించిన శిక్షను సవరించి.. డిప్యూటీ కలెక్టర్ పదవి నుంచి తహసీల్దార్ పోస్టుకు డిమోట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాం. ఆయన పేదల ఇళ్ల నిర్మాణం కోసం నాలుగు వారాల్లోపు రూ.లక్ష జరిమానా చెల్లించి, రసీదు కూడా కోర్టుకు సమర్పించాలి. తదుపరి పదోన్నతుల కోసం ఆయన సీనియారిటీని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి' అని జస్టిస్ బీఆర్ గవాయ్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జైలు శిక్ష తప్పించుకోవాలంటే డిప్యూటీ కలెక్టర్ స్థాయి నుంచి తగ్గి తహసీల్దార్ పదవి చేపట్టడానికి అంగీకరిస్తూ అండర్‌టేకింగ్ లెటర్ ఇవ్వాలని గత వాయిదాల్లోనే సూచించినా పిటిషనర్ అంగీకరించకపోవడంతో జస్టిస్ గవాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

**అప్పుడైతే ఇంక్రిమెంట్ కోతతో ఆపేసేవాళ్లం**

జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'పిటిషనర్ తొలిరోజే ఇందుకు అంగీకరిస్తే మేం 2, 3 ఇంక్రిమెంట్ల కోతతో ఆపేసేవాళ్లం. కానీ నాలుగు వాయిదాల వరకు తీసుకొచ్చారు. ఈ రోజు కూడా మా సూచనను అంగీకరించకపోతే మేం ఏ ప్రభుత్వం సాహసించలేని ఉత్తర్వులిచ్చేవాళ్లం. ఇలాంటి ఉత్తర్వులిచ్చేటప్పుడు మాకూ బాధ ఉంటుంది. కానీ నిస్సహాయులం' అని వ్యాఖ్యానించారు.

## సచివాలయం మహిళా పోలీస్‌లకు కీలక అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

కేటాయింపులపై కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

**పదోన్నతులకు రంగం సిద్ధం..**

2019 అక్టోబర్ 2న సచివాలయ వ్యవస్థ ప్రారంభం అయింది. అప్పట్లోనే మహిళా పోలీసులను ఎంపిక చేశారు. కానీ వీరు ఏ శాఖ పరిధిలో పని చేస్తారో తెలియదు. అందుకే వీరికి ఎటువంటి పదోన్నతులు లభించలేదు. ఇప్పుడు ప్రమోషన్లు సిద్ధమవుతున్న వేళ వీరు శాఖల ఎంపిక కీలకం. హోం శాఖలో కొనసాగాలనుకునే వారికి తప్పకుండా ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించిన వారికి ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో, మిగిలిన వారిని మినిస్ట్రీయల్ పోస్టుల్లో నియమిస్తారు. ఇప్పటివరకు ప్రాథమిక నిర్ణయానికి వచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖను ఎంచుకునే మహిళా పోలీసుల పదోన్నతుల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చింది. ఐసిడిఎస్ ప్రాజెక్టు క్లస్టర్ విధానాన్ని కొత్తగా ప్రతిపాదించారు. దీని ప్రకారం తొలి క్లస్టర్ స్థాయిలో మహిళా పోలీస్ గా తీసుకుంటారు. ఆ తర్వాత మండల స్థాయిలో, ఆపై డివిజనల్ స్థాయిలో పదోన్నతులు ఉంటాయి.

**ఎటువైపు మొగ్గు..**

హోం శాఖలో మహిళా పోలీసులు చేరితే వారిని పోలీసులుగా పరిగణిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయిస్తే మాత్రం శిశు గృహాలు, జువైనల్ హోమ్ లు ఉంటాయి. మిషన్ శక్తి కింద బాల్యవివాహాలను నియంత్రించడం, పని ప్రదేశంలో పిల్లల సంరక్షణ కేంద్రాల పర్యవేక్షణ వంటి బాధ్యతలు అప్పగిస్తారు. అయితే ఎక్కువమంది ఐసిడిఎస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. మహిళా శిశు సంక్షేమ శాఖ అయితే సేఫ్ జోన్ అని ఎక్కువ మంది భావిస్తున్నారు. అయితే ఈ 13 వేల మందికి పైగా మహిళా ఉద్యోగులు ఏ శాఖ వైపు మొగ్గు చూపుతారు అనేది ఆసక్తికరంగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో నవీన్ మృతి చెందటం బాధాకరం, దురదృష్టకరం

డా.డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్





**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**

ఉన్నత విద్య కోసం సైప్రస్ కంట్రీకి వెళ్లి నిన్న రోడ్ ప్రమాదంలో గురజాల పట్టణంకు చెందిన నవీన్ మృతి చెందటం చాలా బాధాకరం, దురదుష్ట కరం అని డా" చింతలపూడి అశోక్ కుమార్ వైయస్సార్ సిపి రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి తెలిపారు.. గురజాల నియోజకవర్గం కు చెందిన నల్లా నవీన్ తండ్రి పేరయ్య ఒక పేద రైతు బిడ్డ సామాన్య కుటుంబంలో పుట్టిన నవీన్ ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నాడు ఇటువంటి రైతు కుటుంబానికి చెందిన విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం నవీన్ మృతదేహాన్నీ ఇండియాకు తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. నవీన్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నవీన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ఇండియన్ ఆర్మీకి వేతన విరాళం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**



పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్ల పూడి సతీష్ కుమార్ తన గౌరవ వేతనాన్ని ఇండియన్ ఆర్మీకి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింథూర్ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీకి వార్డు కౌన్సిలర్ ఉన్న ఆయన ఒక నెల గౌరవ వేత నాన్ని విరాళంగా ప్రకటించారు. నియోజక వర్గ వైయస్సా ర్సీపీ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి సూచనల మేరకు భారత సైన్యానికి తనవంతు సహకారం అందిస్తున్నా రని ఆయన వివరించారు. ప్రజాప్రతి నిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ఇండియన్ ఆర్మీ కి విరాళాలు అందించి తమ దేశభక్తిని చాటుకోవాలని సతీష్ కుమార్ కోరారు.

## విద్యతో పాటు క్రీడలలోనూ రాణించాలి

- ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఈ.త్రిమూర్తి



పెదకాకాని,మేజర్ న్యూస్ :- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి డాక్టర్ ఈ.త్రిమూర్తి అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో క్రీడా దినోత్సవం కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్.త్రిమూర్తి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యతమిస్తున్న సిబార్ దానికి వైద్య కళాశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేస్తాయని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ చివరి సంవత్సరం చదువుతున్న బిడిఎస్ విద్యార్థులు సాధించారు. కార్యక్రమంలో సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్. లింగమనేని కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ టి. కృష్ణమోహన్, స్టూడెంట్ ఎఫైర్ డైరెక్టర్ డాక్టర్. ప్రణీత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వెంకటరమణ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా సీఎంఆర్ఎఫ్ సాయం : చీఫ్ విప్ జీవీ



వినుకొండ, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన జీవీ, మక్కెనఆపద, అవసరంలో ఉన్నవారికి లంచం అన్నమాటకు తావులేకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వేగంగా సాయం అందుతుందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా విజ్ఞప్తి నుంచి చెక్కుల పంపిణీ వరకు పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఈ విషయంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తన కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. వినుకొండలోని తన కార్యాలయంలో శనివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గం పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు రూ.58,11,530 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి అడిగిన ప్రతీ ఒక్కరికీ లేదనకుండా సాయం చెస్తున్నామన్నారు. ఎంతో మానవతా దృక్పథంతో ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు... సీఎంఆర్ఎఫ్‌కు వినతులను వీలైనంత వేగంగా పరిష్కరించాలని పదేపదే సూచిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద ప్రజల అరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జీవీ ఆంజనేయులు చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు, ఆస్పత్రి ఖర్చులు అయిన ప్పుడు, ముందస్తు శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సిన అనేక మంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటున్నారని, వారందరికీ సాయం అందేలా పార్టీ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు సిఫారసు చేస్తున్నామ న్నారు. అడిగిందే తడవుగా అవసరంలో ప్రతిఒక్కరికీ పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎం చంద్రబాబు ఆర్థిక సాయం అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ఎంతోమందికి సాయం అందజేశామని, తాజాగా అత్యవసర చికిత్స చేయించుకోవ డానికి వీలుగా ముందస్తుగా నలుగురికి రూ.14 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ)ని, 59 మంది లబ్ధిదారులకు రూ.43.61 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలో యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కమిటీ సభ్యులను ప్రకటించారు అనంతరం జర్నలిస్టులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రజల గొంతుగా పనిచేస్తున్న జర్నలిస్టులను అభినందించారు. జర్నలిస్టులకు ఇంటి సదుపాయాలు వైద్య సదుపాయాలు ఆర్థిక సదుపాయాలను అందించే విధంగా కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మీడియా సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు బొల్లా గిరిబాబు పుట్టినరోజు వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్:**

వినుకొండ పట్టణంలోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వినుకొండ మాజీ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువ నాయకులు బొల్లా గిరిబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వినుకొండ వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి కేక్ కట్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక గొప్ప వరం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలం పేరూరు పాడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక గొప్ప వరం అన్ని కొనియాడారు బొల్లాపల్లి మండల మాజీ తెలుగుయువత అధ్యక్షులు బొప్పూడి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీప్ విప్ వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు కృషితో పేరూరుపాడు గ్రామపంచాయతీ లబ్ధిదారులు మందగాని శ్రీనివాసరావు%ం% మూడవ చిన్న హనుమానాయక్ లకి లక్ష40 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు బొప్పుడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాసర్లడ్డ గోవిందరాజులు ఎస్టీ నాయకులు శ్రీను నాయక్ వెంకటేష్ నాయక్, మరియు గుర్రం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట నియోజకవర్గం నరసరావుపేట మండలం కే యమ్ అగ్రహారం నందు శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజక వర్గం శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. గ్రామనికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు ఘనంగా ఆహ్వానిచారు ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగారు ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను గ్రామ ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాల నుండి నేరుగా సమస్యలను తెలుసుకోవడం కొరకే గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామాల సమస్యల పరిష్కార వేదిక పల్లెనిద్ర కార్యక్రమని ప్రతి హామీ అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడదల రజనీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

# పోలీసులు కూటమి ప్రభుత్వం తొత్తులుగా పనిచేస్తున్నారు

### చట్ట పరిధిలో పనిచేయకపోతే రాబోవు రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటారు : డాక్టర్. చింతలపూడి అశోక్ కుమాం

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :

వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీ పై పోలీసులు చేసిన దాడిని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామంలో వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన విడుదల రజనీపై పోలీసులు దాడి చేయడం, ఆమె ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులు ప్రజలకు వారధిగా పనిచేయకుండా కేవలం కూటమి ప్రభుత్వ తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఏ కేసు మీద తన అనుచరుడిని అరెస్ట్ చేస్తున్నారో చెప్పకుండా విడుదల రజిని పై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమన్నారు. మాజీ మంత్రి, ఒక మహిళా అని కూడా చూడకుండా రజనీ ని స్థానిక సీఐ పక్కకి తోసేయడం సిగ్గుచేటు అన్నారు. చట్ట పరిధిలో ఎవరైనా, ఎంతటి వారైనా పనిచేయకపోతే రాబోవు



రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. పోలీస్ యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుందో చెప్పడానికి విడుదల రజినిపై జరిగిన దాడి ఒక నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు. ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో భవిష్యత్తులో శిక్ష తప్పదని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు.

**శివాలయానికి స్టీల్ టేబుల్స్, సిమెంట్ బల్లలు బహుకరణ**

పెదకాకాని మేజర్ న్యూస్ :- శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయానికి గుంటూరు ప్రముఖ వైద్యులు పీపుల్స్ ట్రామా ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్. కేసరి వెంకటేశ్వర రెడ్డి భారీ వెంకట ప్రియాంక వారి పిల్లలు జాహ్నవి, కౌశిక్ లతో కలిసి సుమారు రూ. లక్ష విలువ కలిగిన ఆరు స్టీల్ టేబుల్స్, 30 టూల్స్‌ను, గతంలో 15 స్టీల్ టేబు, 75 స్కూల్స్ అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ అందజేసినట్లు తెలిపారు . అదేవిధంగా పెదకాకాని గ్రామ వాస్తవ్యులు బోయపాటి వెంకటరమణ 10 సిమెంట్ బల్లలను అందజేశారు.

**శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి :-**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు దంపతులు శనివారం ఆలయానికి ఇచ్చేశారు.



వారిని ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు, వేద పండితులు, వేద ఆశీర్వచనాలు నడుమ నేల తాళాలతో సాదర స్వాగతం పలికినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. అనంతరం ఆలయ చుట్టూ ప్రదర్శనలు చేసి జస్టిస్ దంపతులను శ్రీ స్వామి వారి శ్వాస వస్త్రాలతో సత్కరించి, చిత్రపటాన్ని, ప్రసాదం అందజేసి నట్లు తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న త్రివిధ దళాలకు విజయం సాధించాలని బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**వినుకొండ, మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనల ప్రకారం భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ కార్యకర్తలు మరియు నాయకులు మన దేశ సైన్యానికి విజయం లభించాలని కోరుతూ ఈరోజు వినుకొండ పట్టణంలోని పుట్టా బత్తుని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న కృషిని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్, పట్టణ అధ్యక్షులు సుధాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు వీర రాఘవులు, కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. దేశం క్షేమం కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ, "మన సైనికులు దేశ సరిహద్దులను కాపాడుతూ, రాత్రింబగళ్లు కష్టపడుతున్నారు. వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. దేశం కోసం ప్రాణాలను అర్పించడానికి కూడా సిద్ధంగా ఉన్న మన సైనికులకు మనందరి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది. వారి ధైర్యసాహసాలు మనందరికీ స్ఫూర్తినిస్తాయి" అని అన్నారు. వినుకొండ పట్టణ మాజీ అధ్యక్షుడు వీర్రాజు మాట్లాడుతూ ఈరోజు మనం ఆంజనేయస్వామిని ప్రార్థించడం ద్వారా, మన సైనికులకు విజయం మరియు రక్షణ లభించాలని కోరుకుంటున్నాము. దేశం కోసం వారి సేవలను మనం ఎప్పటికీ గుర్తుంచుకుంటాము" అని తెలిపారు

## అంగన్వాడీలలో ఆటపాటలతో కూడిన విద్య



**రెంటచింతల, మేజర్ న్యూస్:**

అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని అంగన్వాడీ కార్యకర్త దాసరి మల్లేశ్వరి అన్నారు. శనివారం రెంటచింతల మండల పరిధిలోని తుమృకోట-1 అంగన్వాడి కేంద్రంలో మదర్స్ డే సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ తల్లుల పాదాలకు పూలు చల్లి ఆశీర్వచనాలు పొందారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల మానసిక ఎదుగుదల ప్రకారం వారికి నచ్చిన విధంగా ఆటపాటలతో కూడిన విద్యను అందించడంతోపాటు మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడే అనేక కార్యక్రమాలు చేయించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు ఆరోగ్య పరీక్షల నిర్వహించడంతోపాటు వారి ఎదుగుదలకు అవసరమైన సూచనలు పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం కోసం ప్రత్యేక పూజలు..

**రెంటచింతల మేజర్ న్యూస్:**

భారతదేశం మీద పాకిస్తాన్ జరిపే ఉగ్రవాద దాడులను భారత సైన్యం దీటుగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను ఆ భగవంతుడు కల్పించాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత సైన్యానికి మనోధైర్యాన్ని అందించాలని దేశానికి విజయం చేకూరాలని దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో విజయ సంకల్ప పూజను భారతదేశం పేరు మీద పూజలు నిర్వహించడం జరుగుతున్నది . ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం రెంటచింతల గ్రామంలో రైలు పేటలో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పేరు మీద అదేవిధంగా త్రివిధ దళాల పేరు మీద దేశ ప్రజల పేరు మీద వేద పండితులు శ్రీ మారుతి శాస్త్రి గారి చేతుల మీదగా పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి ఉపాధ్యక్షుడు మండలం సురేష్ బాబు కోశాధికారి కొత్త రాజేశ్వరరావు రాము కిరణ్ కుమార్ సుబ్బారెడ్డి బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



# మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి కాంతులు

- నారా లోకేష్ ఆలోచన నుంచి పుట్టిన పథకం
- ఇప్పటివరకూ 3508 మంది మహిళలకు శిక్షణ
- నారా లోకేష్ సొంత నిధులతో ఉచితంగా 3508 కుట్టు మిషన్లు పంపిణీ
- అద్భుత పథకం అంటున్న లబ్దిదారులు



**మంగళగిరి మేజర్ న్యూస్:**

ఊర్లలో పాత ఇళ్లు ఏ గుమ్మం చూసినా, పసుపు రంగులో కనిపిస్తుంది. శుభానికి సంకేతం అయిన పసుపు కొందరు పూస్తే, మరికొందరు పసుపు రంగు పెయింట్ చేస్తారు. మంగళగిరి నియోజకవర్గంలోని వేలాది ఇళ్లలో స్వయం ఉపాధి శుభ సంకేతం పసుపు రంగులో కుట్టు మిషన్లు మనకు దర్శనమిస్తాయి. ఇవన్నీ 2022 నుంచి నేటివరకూ నారా లోకేష్ తన సొంత నిధులతో మహిళామణుల స్వయం ఉపాధి కోసం ఉచితంగా అందించినవే.. మంగళగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. అపజయం పాలైనా, తనను ఇంతగా ఆదరించిన ప్రజల మంచి చెడ్డలు చూడటం తన బాధ్యతగా భావించారు. తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే వారికి చేయూతనందించేందుకు వివిధవర్గాల సంక్షేమానికి ఏడు పథకాలు రూపొందించి, పకడ్బందీగా అమలు చేశారు. చేనేతలు, స్వర్ణకారులు, మహిళలు, చిరువ్యాపారుల స్వయం ఉపాధికి తన సొంతనిధులతో పరికరాలు, సామాగ్రి, పెట్టుబడిగా అందజేశారు. తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతకు చేసిన కృషిని తన తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబు నుంచి వారసత్వంగా స్వీకరించారు నారా లోకేష్. తల్లి భువనేశ్వరి ఆశీస్సులు, భార్య బ్రాహ్మిణి ప్రోత్సాహంతో స్త్రీశక్తి పథకానికి రూపకల్పన చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో కుల,మతాలకు అతీతంగా ఆసక్తి గల మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సు, టైలరింగ్ శిక్షణకు ఉద్దేశించిన స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గ కేంద్రంలో తొలి స్త్రీశక్తి కేంద్రం 2022, జూన్20 ప్రారంభించారు. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచుల్లో 2226 మందికి నిపుణులైన వారితో శిక్షణ ఇప్పించారు. శిక్షణకాలంలో దారం-సూది కూడా మహిళలు తీసుకురావాల్సిన అవసరం లేకుండా, కేంద్రం నుంచే ఉచితంగా సరఫరా చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న 2226 మందికి సర్టిఫికెట్లు అందజేసి, కుట్టుమిషన్లు ఉచితంగా అందజేశారు. ఆసక్తి గల మహిళలు అధిక సంఖ్యలో వస్తుండడంతో నియోజకవర్గంలో ఇతర మండలాలలోనూ స్త్రీశక్తి కేంద్రాలు నెలకొల్పారు. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది ట్రెనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసుకోగా, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశారు. వీరంతా ఇప్పుడు టైలరింగ్ షాపులు, ఇళ్లల్లోనూ టైలరింగ్ ద్వారా ఉపాధి పొందుతున్నారు. మూడేళ్లుగా విజయవంతంగా నడుస్తున్న స్త్రీ శక్తి పథకానికి ఖర్చు అయిన ప్రతీ రూపాయి నారా లోకేష్ తన జేబులోంచి వెచ్చిస్తున్నారు.

# నేడు మంగళగిరిలో 3కె రన్ శారీ వాక్, డీజే కార్యక్రమాలు

**మంగళగిరి మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా మంగళగిరి నేతన్నల కోసం మే 11 తేదీన సాయంత్రం 6 గంటల నుంచి స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్ నుంచి గౌతమబుద్ధా రోడ్డులోని బస్టాండ్ సెంటర్ వరకు త్రి కే రన్, శారీ వాక్ వీ-వైబ్ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 3కె రన్, శారీ వాక్ కార్యక్రమంతో పాటు మంగళగిరి నేతన్న చేతులమీదుగా తయారైన వస్త్రాలతో 'మహిళల ఫ్యాషన్ షో', ప్రీతి ఆధ్వర్యంలో డీజే ఉంటుంది. ప్రధానంగా వీవర్ శాలను, మంగళగిరి నేతన్నలను సపోర్టుచేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్లు... 79976 03025, 90300 03025, 97051 34520 లలో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమాలకు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్, వేగ జ్యూయలర్స్, అహంప్రాణ ఫౌండేషన్, గ్రాండ్ విజయవాడ బైజీఆర్టీ, జేడీ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్, ఇండియా ఇన్సూర్, ఫైకెర్ సర్వీసెస్ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

- స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే తమ ధ్యేయమని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. పొన్నూరు నియోజకవర్గం వేజెండ్ల గ్రామం కృష్ణ మందిర్ గురునాథ్ హోటల్ దగ్గర అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ, సంబంధిత సమస్యలు, అలాగే ఇతర సమస్యలతో బాధపడుతున్న సుమారు 250 మంది స్త్రీ పురుషులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలోని పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శనక్కాయల రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తల్లి బిడ్డ క్షేమంగా ఉండి సులువు ప్రసవం అయ్యే మార్గాల గురించి వ్యాయామం, తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు తల్లి తీసుకోవాల్సిన వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పించారు. వైద్య పరంగా పేద ప్రజలకు ప్రభుత్వాలు చేస్తున్న సేవలలో భాగంగా తమ వంతు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, డాక్టర్ సిరి , అహల్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పట్టణంలో, 1.30 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేసిన కన్నా



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలో కోటి 30 లక్షలు రూపాయలు విలువ కలిగిన పనులకు స్థానిక శాసనస భ్యులు కన్నా లక్ష్మీనారాయణ శనివారం శంకుస్థాపన చేశారు. 9వ వార్డు గుంటూరు రోడ్డు నుండి జడ్జి బంగ్లా వరకు 37 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు, అన్నా క్యాంటీన్ నుండి జగ్జీవన్ రావు విగ్రహం వరకు 19లక్షల డెబ్బై వేల రూపాయలతో సీసీ రోడ్డు ప్లాట్ ఫామ్, గవర్నమెంట్ హాస్పటల్ నుండి మీసేవ సెంటర్ వరకు 29 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు, తారకరామాసాగర్ వాకింగ్ ట్రాక్ 16 లక్షల 40 వేల రూపాయలతో అభివృద్ధి, 26వ వార్డులో శివాలయం వెనుక 11 లక్షల ఇరవై వేల రూపాయలతో సీసీ డ్రైన్స్, 19వ వార్డులో 17 లక్షల 50 వేల రూపాయలతో కల్వర్టు బ్రిడ్జి కి కన్నా లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు.

**వీర జవాన్ మురళి నాయకులకు ఘన నివాళి...**

పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పూల మాలలు వేసి అశ్రునివాళులు అర్పించారు. పట్టణంలోని రఘురాం నగర్ నందు ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**నందిగామ గ్రామంలో...**

సత్తెనపల్లి రూరల్ మండలం, నందిగామ గ్రామంలో పేదింటి మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టు మిషన్ల( టైలరింగ్) ట్రెనింగ్స్ సెంటర్ ను శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాలు.



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల తొమ్మిదవ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలు శనివారం కొనసాగాయి. ఆలయ అర్చకులు మాల్యవంశం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాల నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం లక్ష్మీ నరసింహ హోమం నిర్వహించారు. 9 గంటలకు లక్ష పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు నరసింహ హోమం సాయంత్రం.7 గంటలకు. తిరుచ్చి ఉత్సవం చతుర్వేద పారాయణం నృత్యం గీతం గీతానాథం శంఖా నాదం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్లను అసిస్టెంట్ కమిషనర్ అనపరెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

# ఆస్తి కోసం కన్న తండ్రినే కడతేర్చిన తనయుడు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఆస్తి కోసం కన్న తండ్రినే కడతేర్చాడు ఓ కసాయి కొడుకు. ఈ దారుణ ఘటన మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి బేతపూడిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాల మేరకు బేతపూడికి చెందిన అదవి శ్రీనివాస్ (51) గత కొంత కాలంగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో వేరే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. కొడుకు పరమేష్ తరచూ ఆస్తి విషయంలో తండ్రి శ్రీనివాస్ తో గొడవలకు దిగుతూ ఉండేవాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం పరమేష్



తండ్రి శ్రీనివాస్ పై దాడి చేయగా గాయపడ్డాడు. ఇటీవల ఆస్తి పంపకం వివాదం ముదరటంతో శుక్రవారం రాత్రి ఉద్యోగం ముగించుకుని పరమేష్ ద్విచక్ర వాహనం పై వస్తుండగా అదే సమయంలో తండ్రి శ్రీనివాస్ ఇంటికి నడుచుకుంటూ వెళుతున్నాడు.

అప్పటికే తండ్రిపై కక్ష పెంచుకొని ఉండటంతో రాడ్డుతో తలపై మోది హత్య చేశాడు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ సీఐ వై శ్రీనివాసరావు , ఎస్సై లు చిరుమామిళ్ల వెంకట్, మహేష్ లు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

కార్మిక, కర్షక సంఘాల పిలుపు



తాడేపల్లి, మేజర్ న్యూస్: కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు మునునూరు సుహాస్ అధ్యక్షతన ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు సీపీఎం కార్యాలయం వద్ద కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో శనివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండలం నాయకులు పల్లె కృష్ణ, ఏఐటీయూసీ తాడేపల్లి ప్రాంత ఏరియా నాయకులు కంచర్ల కాశయ్య, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, సిఐటియు నాయకులు నాగ పోగు విజయరాజు, చొక్కా మరియదాసు, పుల్లగూర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు



మంగళగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో లోక క్షేమం కొరకు ధర్మ రక్షణ కొరకు ఆపరేషన్ సింధూర్ " లో భారతదేశం విజయం సాధించాలని కోరుతూ శనివారం మంగళాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి జగద్గురు శంకరాచార్య , శ్రీవిద్య నృసింహ భారతి స్వామీజీ,శ్రీ రాజరాజేశ్వరి పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ యోగి అంబికేశ్వ రానందా స్వామీజీ,మణి ద్వీపం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బుద్దంటి రవి కిరణ్, రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి గౌరవ జాతీయ అధ్యక్షులు కళ్యాణానంద స్వామీజీ, స్వామి కరుణానంద గిరి, స్వామి స్వాత్మానంద, షణ్ముఖ ఆశ్రమం కృష్ణ స్వామి, అంజనానంద స్వామీజీ, శివశక్తి ప్రతాప్ నాథ్ స్వామీజీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రజల మన్ననలు పొందుతున్న రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్..

ముఖ్య అతిథిగా హాజరైన యాగంటి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ నందు రవితేజ హాస్పిటల్ స్థాపించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పాల్గొని డాక్టర్ సుష్మిత,డాక్టర్ శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబ నుంచి వచ్చి ఉన్నతమైన చదువులు చదివినా డాక్టర్స్ సుష్మిత, శ్రీకాంత్ పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని వెనుకబడిన మాచర్ల ప్రాంతాన్ని ఆధునికి వైద్యసేవలు అందించాలని రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి అతి తక్కువ సమయంలో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు పొందారన్నారు. అలాగే గతలో మాచర్ల నియోజకవర్గం ప్రజలు చిన్న పాటి వైద్యానికి కూడా నరసరావుపేట,గుంటూరు నగరానికి వెళ్లి ఎక్కువ ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందేవారని లక్షలు బిల్లు ఖర్చు పెట్టే వారని వెల్లడించారు... కానీ మన మాచర్ల పట్టణంలో రవితేజ స్పెషాలిటీ ఏర్పడిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చులతో వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.

# ప్రజల సొమ్ము దొంగల పాలు

-మాజీ సీఎం ఇంటి సమీపంలో డెకరేషన్ లైట్లు మాయం

-గ్రానైట్ రాళ్లది అదే దారి -పాడైపోయిన రోడ్డు



తాడేపల్లి, మేజర్ న్యూస్: రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెతను నిజం చేస్తూ తాడేపల్లిలో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు చేసిన అభివృద్ధి పనులు దొంగల పాలు అయ్యాయి. భరతమాత విగ్రహం నుండి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ రోడ్డు అభివృద్ధి చేశారు. ఇక్కడున్న పేదల ఇళ్లను తొలగించి, వారికి నష్టపరి హారం ఇచ్చి ఆత్మకూరు దగ్గర ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చారు. ఇక్కడే మాజీ ముఖ్యమంత్రి రెండెకరాల స్థలంలో పెద్ద భవంతి ఏర్పాటు చేసుకున్నారు. ఆయన అధికారంలో ఉన్నంతకాలం ఆ రోడ్డుపై సీఎం భద్రత పేరుతో సామాన్య ప్రజలను ఎవర్ని అనుమతించలేదు. ప్రభుత్వం మారిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఈ దారిని వినియోగించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి బాగు చేసిన ఈ రోడ్డు మాజీ సీఎం ఇంటి సమీపంలో పాడైపోయి వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇప్పటికే అనేకమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలయ్యారు. ప్రస్తుతం ప్రమాదాల నివారణకు ఆ ప్రాంతంలో పోలీస్ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేసి మమా అనిపించారు. ఈ రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయటంతో పాటు రోడ్డుకి ఇరువైపులా డెకరేషన్ లైట్లు ఏర్పాటు చేశారు. డెకరేషన్ లైట్లు ఇప్పటికే దొంగలు ఎత్తుకెళ్లారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇంటి ప్రధాన ద్వారం వద్ద నుండి అర కిలోమీటర్ మేర పెద్ద ఎత్తున గ్రీనరీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటికి నీరు పోసే దిక్కు లేక ఎండిపోయి మొక్కలు బోరు మంటున్నాయి. ఇక్కడ గ్రీనరీని కాపాడగలిగితే చుట్టుపక్కల అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న అనేకమంది పెద్దలు మరియు వీఐపీలు అక్కడ ఆహ్లాదం పొందే అవకాశం ఉంది. కాకపోతే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలు కూర్చోవడానికి వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. చెట్లకు నీళ్లు పోసే నాథుడు లేక పచ్చదనం, పరిశుభ్రత ఇక్కడ వెక్కిరిస్తుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సెంటర్ డివైడర్ పై వేసిన గ్రానైట్ రాళ్లు కూడా దొంగలు ఎత్తుకు పోతున్నారు. పక్కనే పంట కాలువ, ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న ఈ ప్రాంతాన్ని రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి చేయాలని పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు కె శేషయ్య అధికారులను కోరారు.

# అద్భుతమైన రీతిలో నూతన మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం : మంత్రి మనోహర్

తెనాలి, మేజర్ న్యూస్



తెనాలి పట్టణంలో అద్భుతమైన రీతిలో ఆధునిక వసతులతో నూతనమున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్పర్సన్ ఛాంబర్లో శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఆర్కిటెక్ కె.నవీన్తో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. త్వరలో నిర్మించనున్న మున్సిపల్ భవనానికి సంబంధించిన పలు డిజైన్లను మంత్రి పరిశీలించారు. వాటిలో ఒక డిజైన్ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ కార్యాలయం సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. దీనిని పబ్లిక్ ప్రవేట్ పార్టనర్షిప్ పద్ధతిపై (పీపీపీ) నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మన్నారు. దీనికి సుమారు 40 కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అన్నారు. జూన్ నాటికి మున్సిపల్ కార్యాలయం ఎదురుగాఉన్న గాంధీ కూరగాయల మార్కెట్ భవనంలోకి అన్ని విభాగాలను తరలించనున్నట్లు చెప్పారు. మూడు నెలల్లో టెండర్లు పూర్తి చేసుకుని భూమిపూజ చేసే అవకాశం ఉందన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు చిరస్థాయిగా భవనం ఉండే విధంగా నిర్మాణాలు జరుపుతామని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ధీటుగా దీనిని నిర్మించనున్నట్లు ప్రకటించారు.

### ఫుట్ ఓవర్ బ్రిడ్జి డిజైన్లు తయారు చేయండి.

మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న క్యాంటీన్ వద్ద నుంచి ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న గుంటూరు బస్టాప్ వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అవసరమైన డిజైన్లు తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆర్కిటెక్ కె.నవీన్కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం ఆయన ఆ ప్రాంతాన్ని నవీన్తో కలిసి పర్యటించారు. బ్రిడ్జి నిర్మాణానికి తీసుకోవా ల్సిన చర్యలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ చెంచుపేట, మారీసుపేట ప్రాంతాల నుంచి కాలి నడకన వచ్చే పాదచారుల కోసం దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ రావడానికి ఆ ప్రాంతాల వారు వచ్చే సమయంలో అనేక రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయన్నారు. ఆ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే బుర్రిపాలెం రోడ్డులో స్పోర్ట్స్ కాంప్లెక్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఇటీవల ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.10కోట్లతో ఈ రెండు నిర్మాణాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు, ఆర్వో రాంప్రసాద్, ఇన్ఛార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, ఏసీపీలు శివన్నారాయణ, వాణి, టీపీవో సాంబశివరావు, డీఈ సుబ్బారావు, ఏఈలు సునీల్, సూరిబాబు, వైఎస్సార్సీపీ నాయకులు తాడిబోయిన రమేష్, జనసేన పార్టీ నాయకులు హరిదాసు గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత ఇబ్రహీం జన్మదిన వేడుకలు



మంగళగిరి, మేజర్ న్యూస్: నగరంలోని పాత బస్టాండ్ సెంటర్లో శనివారం దేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఇబ్రహీం కట్ చేశారు. పలువురు దేశ తమ్ముళ్లు, మైనార్టీ నాయకులు ఇబ్రహీంను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడారు. ఇబ్రహీం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీకి మరిన్ని సేవలందిస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు వెలగపాటి విలియం, పోలుమట్ల ప్రేమ్ కుమార్, ఖైరబోయిన శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, బుల్లా కోటి, గోసాల రాఘవ, మల్లెల నాగయ్య, గల్ఫ్ సుభాని, కమల నాభుడు, గాజుల వీర కృష్ణ, ఎండి నజీర్ అండ్ బ్రదర్స్, గుండాల వీర రాఘవులు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, సీపీఎం నాయకులు కుర్రా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెల 86% పంపిణీతో బొల్లాపల్లి ముందంజ : సుధాకర్

వినుకొండ, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోనే 86% రేషన్ పంపిణీలో బొల్లాపల్లి మండలం ముందుంటుందని మండల తాసిల్దార్ సుధాకర్ అన్నారు. మండలంలో ని ప్రతి ఒక్క గ్రామంలో రేషన్ పంపిణీ తో పాటు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతుందని తెలిపిన ఆయన అధికారులు ఎటువంటి అవాంఛ నీయ అవినీతి కి పాల్పడిన సహించేది లేదని ఆయన తెలిపారు. రానున్న కాలంలో తనిఖీలు అదనంగా ఉంటాయని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని డీలర్లను హెచ్చరించారు.

## ఉగ్రభూతాన్ని అంతం చేయడమే భారత్ లక్ష్యం

- పాకిస్థాన్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ
- సైనికుల పోరాటానికి అండగా ఉందాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు. దేశ సరిహద్దుల్లో కాల్పుల విమరణకు ఇరు దేశాలు అంగీకారం తెలపడం శుభసూచకమని, కానీ పాకిస్థాన్ ముష్కరులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వేళ అంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్ అభ్యర్థన మేరకే కాల్పుల విమరణ జరిగిందని, ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఉగ్రభూతాన్ని అంతం చేయడమే భారత్ అసలు లక్ష్యమన్నారు. దేశం కోసం పోరాడుతున్న జవానులకు మనోధైర్యాన్ని కలుగచేసేందుకు అందరం సమష్టి కృషి చేద్దామన్నారు. మతం అడిగి హతమారుస్తున్న ఉగ్రవాదులను అంతమొందించాల్సిన అవసరం ఈ సమాజానికి ఎంతైనా ఉందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం దేశభక్తితో పౌరులంతా ఏకాగ్రతతో ఉండాలని కోరారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్మిన వేళ పోరాటం చేస్తున్న సైనికులకు ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైనికులకు ఆయన తన సంఘీభావాన్ని ప్రకటించారు. పాకిస్థాన్ ఉగ్రవాదంపై మన సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం మన సైనికుల అంకిత భావానికి నిదర్శమన్నారు. ఉగ్రవాద చర్యలపై భారతదేశం తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచంలోని మెజారిటీ దేశాలు సమర్థిస్తున్నాయని, ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి, పోరాటం చేసిన సైనికులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు. పహేల్గాం ముష్కరుల దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. ఉగ్రవాదం అంతమయ్యేంతవరకు ఇది కొనసాగుతుందని తెలిపారు. పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని.. ఉగ్రవాదులకు స్థావరాలను కల్పించడం మానేయాలని మోహనకృష్ణ హితవు పలికారు.

**మురళీనాయక్ త్యాగాన్ని దేశం మరవదు**

ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ కుటుంబానికి మన్నవ మోహనకృష్ణ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీనాయక్ త్యాగాన్ని దేశం మరవదని, సరిహద్దుల్లో శత్రుమూకలతో పోరాడి ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

## 14న జాబ్ మేళా.. యువతకు సువర్ణావకాశం

- సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే నసీర్
- జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోగ యువతకు సువర్ణావకాశమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి నసీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనకు రాష్ట్రంలో పచ్చతివాచీ పరిచారని, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు రానున్నాయని చెప్పారు. జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదో తరగతి నుంచి పీజీ చదివిన యువతీ, యువకులకు ఇదో గొప్ప వరమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాంతంలో యువతకు జాబ్ మేళాపై అవగాహన కల్పించాలని సూచించారు. గుంటూరులోని జలగం రామారావు హైస్కూల్లో జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యల్లావుల అశోక్, మీరావలి, దీప్తి, మహంకాళి నరసింహారావు, జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, మహమ్మద్ హఫీజ్, శీను నాయక్, పిడతల బాబురావు, అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ పేదలకు ఆపన్నహస్తం : ఎమ్మెల్యే నసీర్

- 12 మందికి రూ.29 లక్షల చెక్కులు అందజేత
- సీఎంకు, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామన్న బాధితులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



సీఎం సహాయనిధి పేదపాలిట ఆపన్నహస్తమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 12 మంది బాధితులకు రూ.29 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకుని ఆర్థికంగా చితికిపోయిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని చెప్పారు. పేద ప్రజలెవరూ వైద్యానికి ఇబ్బందులు పడకూడదనే గొప్ప మనసుతో సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1.85 లక్షలు పేద ప్రజలకు అందించామని, ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా నిలుస్తోందని చెప్పారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ తాము అనారోగ్యం కారణంగా ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స తీసుకుని తీవ్రంగా నష్టపోయామని, ఎమ్మెల్యే నసీర్ ను కలిసిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా ప్రయత్నించిన ఎమ్మెల్యే నసీర్, అందించిన సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటామని రెండు చేతులు జోడించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యల్లావుల అశోక్, మీరావలి, దీప్తి, మహంకాళి నరసింహా రావు, జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, మహమ్మద్ హఫీజ్, శీను నాయక్, పిడతల బాబురావు, అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు

గుంటూరు
గ్రామీణ కారప్పొడి
సాంబారు కారం, పచ్చళ్ళు కారం
FSSAI : 20124141001409

నాణ్యమైన, తొడిమలు తీసిన గుంటూరు
మిరపకాయలు.. ఇంటి తరహాలో
కారం మరియు మసాలా కారం
అమరావతి రోడ్డు, గుంటూరు - 522007
సెల్ : 90597 90099